# నంద్యాల జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ ప్రారంభం.

**19 సంవత్సరాల లోపు బాల బాలికల చదరంగం పోటీలు. -ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:**

ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఆదివారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా స్థాయి 19 సంవత్సరాల లోపు బాల బాలికల ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభమైంది. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సత్యసాయి జిల్లా క్రీడా అధికారి కిషోర్ చదరంగం బోర్డ్ పై పావులు కదిలించి లాంఛనంగా టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ మేధాశక్తిని పదును పెడుతుందన్నారు. విద్యార్థులలో ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందన్నారు. క్రీడల ద్వారా గెలుపు,ఓటములను స్వీకరించే ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. గెలిచినవారు మళ్లీ గెలవాలని, ఓటమి చెందిన వారు నిరంతర సాధన ద్వారా భవిష్యత్తులో గెలుపు సాధించడానికి కృషి చేయాలని కోరారు. రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి, సత్యసాయి జిల్లా క్రీడా అధికారి కిషోర్, సత్య సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మణికంఠ రెడ్డి, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, కోశాధికారి శ్రీనిష్ ,క్రీడాకారులు వారి శిక్షకులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అన్నదానానికి విరాళం అందజేసిన టీడీపీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 08:**

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండల సమీపంలోని ఆత్మకూరు రోడ్డు నందు పిల్లకాల్వ సమీపంలోని శ్రీ సర్వేశ్వరలాయము నందు మహా శివరాత్రి సందర్భంగా పాదయాత్ర చేయుచున్న శివ భక్తులందరికి అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యాలయంలో రాష్ట్ర బేడా బుడగజంగాల అధికార ప్రతినిధి,నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు పాల్గొనడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమానికి తన వంతుగా కమిటీ వారికి 5వేల రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వద్దే నాగేంద్ర, హిమామ్ హుస్సేన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.